# ఫైనల్ స్ట్రోక్



## గంటి రమాదేవి

**బంగారు రంగులో వున్న ఆమె ముఖం, నల్లటి వత్తయిన జుట్టు, అమాయకమైన పెద్ద కళ్ళు — ఆమెకింకా జనసోకడ తెలీదు. పదహారు నిండిన ఆమెలో అమాయకత్వం కనపడుతోంది. సామ దాన భేద దండోపాయాలు...**

ఎస్.బి.వి.డి.రావు డాక్టర్ పట్టా పొందేసరికి మూడు పదులు దాటింది. సామాల భేతాళ వెంకట దామోదరరావు డాక్టరు అవడం తాబేలు పరుగు పందెంలో పాల్గొని గెలిచిన విధంగా జరిగింది.

కుటుంబంలో అందరూ డాక్టర్లే అని గర్వంగా చెప్పుకునే సామాలవారి వంశంలో జన్మించిన రావుకు, ఆ వృత్తి అంటేనే పరమ డోకు.

ముప్పైవేల డొనేషన్‌తో, బీహార్‌లో దర్భంగా దగ్గరున్న కాలేజీలో చదివి డిగ్రీ పూర్తి చేసాడు. డబ్బున్నవాడు కాబట్టి డాక్టరయ్యాడు. బాగా డబ్బున్నవాడు కాబట్టి అమెరికా చదువు వెలిగించాడు.

తండ్రి, తల్లి, తాత, ముత్తాత అందరూ డాక్టర్లేగల వంశం అని గర్వంగా చెప్పుకోవాలని లేకపోయినా, పదేళ్ళొచ్చేసరికి, అలా చెప్పుకోడంలో లాభం కనుపించేసరికి కొంచెం సోజుతో 'మా ఇంట్లో అంతా డాక్టర్లే' అని చెప్పుకునేవాడు.

'లక్ష్మీ నర్సింగ్‌హోమ్' ఆ వూర్లో వున్న పెద్ద నర్సింగ్ హోమ్స్‌లో చాలా పెద్దది. డాక్టర్ లక్ష్మీకుమారి ఆబ్స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీలో డిప్లొమా తీసుకుని ప్రాక్టీస్ మొదలుపెట్టేసరికి ఆ నర్సింగ్ హోమ్ దశ తిరిగిపోయింది.

ఎస్.బి.వి.డి.రావు డాక్టర్ లక్ష్మీకుమారికి ఒకేఒక్క కొడుకు.

రావు ఎలాగూ డాక్టర్ కావాలి కాబట్టి, ఆవిడ చిన్నప్పటి నుంచే వాడికి తర్ఫీదు ఇవ్వాలని తన వెంట తీసుకుపోయేది.

నర్సింగ్ హోమ్‌కు వెళ్ళాలంటే పరమ బోరుగా ఫీలయ్యే రావు పదిహేను ఏళ్ళు వచ్చేసరికి పూర్తిగా మారాడు.

తన పేరులో వున్న వి.డి. అన్న పదానికి వున్న అర్థం, దాని వెనుక ఉన్న రహస్యాలు అవగాహన అయ్యాయి. అప్పట్నించి తన పేరు ఎస్.బి. అని మార్చుకున్నాడు.

పాపం రావుకు తెలియదు ఎస్.బి.రావు అనే పేరులో కూడా తనకు తెలియకుండానే తన ప్రవృత్తిని బయటపెట్టే అర్థం వుందని. పదిహేనో పుట్టినరోజు జరుపుకున్న నాలుగో నెల రావు అలవాటుగా నర్సింగ్ హోమ్‌కు వెళ్ళాడు మధ్యాహ్నం సమయం.

పేషంట్లు ఎవరూ లేరు.

నర్సింగ్ హోమ్ అంతా తిరిగినా లక్ష్మీకుమారి కనపడలేదు.

'అమ్మ ఎక్కడికి వెళ్ళి వుంటుంది' అనుకుంటూ నర్సింగ్ హోమ్ వెనకవైపు వెళ్ళాడు. వెనక బంగాళా పెంకుల క్వార్టర్స్. అక్కడ పనిచేసే స్టాఫ్ వుంటారు. వీళ్ళని అడిగితే చెబుతారు కదాని, నర్స్ సారమ్మ క్వార్టర్స్‌కి వెళ్ళాడు.

అప్పుడు చూశాడు.

జీవితంలో మొదటిసారి — సారమ్మకు తనంటే వుండే మక్కువ.

''రా... బాబూ... రావు'' అని పిలిచి కూర్చోబెట్టింది. చల్లటి డ్రింక్ ఇచ్చింది.

తను తాగాడు.

''ఎంత ముద్దుగా వున్నావ్... మా బాబు. మంచి బాబు'' అని బలంగా తనని పట్టుకుని బుగ్గన ముద్దు పెట్టింది.

ఆమె వూపిరిలో, ముద్దులో వేడికి తన బుగ్గ కాలిపోయింది.

అంతకుముందు ఎన్నోసార్లు ముద్దు పెట్టినా అసహ్యంతో బుగ్గ తుడుచుకునేవాడు.

కాని ఇప్పుడు!

ఆమె మెత్తని పెదవులు. మెత్తని శరీర భాగాలు వేడిగా తగిలాయి. అప్రయత్నంగానే ఆమెను పట్టుకున్నాడు.

కొన్ని క్షణాలు అలా వుండిపోయాడు.

సారమ్మ ముఖంలో ఆశ్చర్యం!

వెంటనే ఏదో తెలిసినట్టు కళ్ళలో మెరుపు!

''ఇక వదులు బాబూ!'' అనేంతవరకు తనకే తెలియదు.

హఠాత్తుగా సిగ్గు ముంచుకు వచ్చింది.

ముఖం కందగడ్డలా ఎర్రబడి వుంటుంది.

నరాలన్నీ బిగిసి తీపుపెట్టి నలిపినట్టయింది.

ఇంటికి వెళ్ళిపోయాడు.

అనుక్షణం, ప్రతిక్షణం సారమ్మే గుర్తుకొచ్చేది. సారమ్మ ఎంత అందంగా వుంటుంది.

ఇన్నాళ్ళూ తనకి కనపడలేదు.

సారమ్మ రావుకన్నా పదేళ్ళు పెద్దది.

నల్లగా, చాలా సామాన్యంగా వుంటుంది.

రావుకి ఆమె చాలా అద్భుతంగా అనిపిస్తోంది.

మర్నాడు మధ్యాహ్నం ఏదో వంకతో మళ్ళా వెళ్ళాడు.

ఈసారి సారమ్మకు పూర్తి అవగాహన వచ్చింది.

మొగలిపువ్వులాటి కుర్రాళ్లే, చాకులాటి నవయువకుల్లే, ఎలా శిక్షణ ఇవ్వాలో ఆమెకి తెలిసినట్టు ఎవరికీ తెలీదు.

మొదటిసారి తేనె రుచి చూసినప్పుడు, పసిబిడ్డ ముఖం వెగటుగా పెడుతుంది!

కాని రావ్‌కు మొదటి ముద్దే మంచి రుచిగా అనిపించింది.

అప్పుడే మొదలుపెట్టాడు రావు.

రంగుల సీతాకోకచిలుక, తేనెలూరే పువ్వులు, అందమైన పువ్వులు, సువాసనగల పువ్వులు ఎన్నో ఝుర్రుతుంది. చూస్తుంది. వాలుతుంది. ఆ పూల పేర్లు రాసుకోదు, గుర్తుంచుకోదు.

ఎందుకో తెలీదు రావు తన పూల పేర్లను తన డైరీలో రాసుకోడం మొదలుపెట్టాడు. గుర్తుంచుకోడానికి ప్రయత్నించాడు.

కాని, ఆ ప్రయత్నంలో సఫలం కాలేకపోయావని తర్వాతగాని తెలియలేదు.

చేపకు ఈత ఎవ్వరూ నేర్పక్కర్లేదు. ఎస్.బి.వి.డి. రావు పదిరోజుల్లోనే తెలుసుకున్నాడు. సారమ్మ మరీ సామాన్యమైనదని.

అతని చూపులో మార్పువచ్చింది. క్రిటికల్‌గా చూస్తున్నాడు అందరినీ.

లోకంలో ఇంత అందముందా?

హెల్త్ విజిటర్స్, లక్ష్మి, మేరీ, కామేశ్వరి. డ్రెస్సర్స్, విమల, రెష్మి... , ఆయా అమరావతి. పనిపిల్ల కుసుమ.

సామదాన భేద దండోపాయాలతో ఒక్కొక్కర్నే టాకిల్ చేసాడు రావు. రావు అందగాడు. కావల్సినంత డబ్బు చేతిలో వుంటుంది. సామదానాలకు ఇవి చాలు.

పెద్ద నర్సింగ్ హోమ్ అధిపతి కొడుకు. భేద దండోపాయాలకు ఇవి పనికొస్తాయి.

చాలా ఆశ్చర్యం కలిగించే విషయాలు చాలా జరిగాయి రావు శృంగార జీవితంలో — అంటే. మొదటి సంవత్సరంలోనే.

కరుగ్గా, మొండిగా వుంటుందనుకున్న కామేశ్వరి,

ఒక్క చిన్న బెదిరింపుతో జెల్లీలా జావకారిపోయింది.

మెత్తగా కనుపించే లక్ష్మీ, ఎంతో కష్టంమీదగాని లొంగుబాటుకు రాలేదు.

పనిపిల్ల కుసుమ చేసిన అల్లరి! రావు కొద్దిలో ప్రమాదం నుండి బయటపడ్డాడు. మళ్ళీ ఇంకోసారి దేన్నీ 'ఫేస్ వాల్యూ'తో తీసుకోకూడదనుకున్నాడు.


పరీక్షలొచ్చాయి. ఎస్ఎస్ఎల్‌సి చక్కగా తప్పాడు.

డాక్టర్ లక్ష్మీకుమారికి తలకొట్టేసినట్టయింది.

కాబోయే డాక్టర్ ఎస్ఎస్ఎల్‌సీ ఫెయిలవడమా! కొడుకుని క్లోజ్‌గా అబ్‌సెర్వ్ చేసిన ఆమె షాక్ తింది.

పట్టుమని పదహారు రాలేదు. అప్పుడే తన నర్సింగ్ హోమ్‌లో వాళ్ళందరినీ... ఛీఛీ...

ఆ రోజు నుంచి రావు నర్సింగ్ హోమ్‌కు రాకపోకలు ఆపివేయబడ్డాయి.



మళ్ళీ సంవత్సరం, ట్యూషన్స్ పెట్టి, పరీక్ష పేపర్లు ముందుగా సంపాదించి, కష్టం మీద గట్టెక్కించింది కొడుకుని ఎల్ఎస్ఎల్‌సి పరీక్ష. ఎఫ్.ఏలో చేరిన రావు కీర్తి కాలేజీ అంతా వ్యాపించిపోయింది. ఎఫ్.ఏ సైన్స్ గ్రూపులో చేరిన ముగ్గురూ — కృష్ణకుమారి, వరలక్ష్మి, తాయారు — రావు వలలో పడ్డారు. చక్కటి రూపం, తియ్యటి మాటలు, డబ్బు నీళ్ళలా ఖర్చు చేయడం ఇవేవీ పెద్ద విషయాలు కాకపోవచ్చు. యవ్వనంలో ఉండే 'ఫేన్సీ వరల్డ్'లో ఇవి ఎంతో గొప్పవిషయాలు.

రావు మొదటి సంవత్సరం ఫెయిలయ్యాడు. మరలా, ట్యూషన్స్, పేపర్లు సంపాదించడం, లంచాలు, మార్కులు వేయించడం — చర్విత చరణంలా జరిగిపోయాయి.

రెండవ సంవత్సరంలో, మరో సెట్ — మాలతి, సరోజ, గౌరి...

బుల్‌డోజర్ నల్లేరు మీద నుంచి వెళ్ళినట్టు, రావు అమాయకపు పువ్వుల మీద నుంచి వెళ్ళిపోయాడు.

ఎస్.బి.రావుకు అప్పుడు తెలిసింది. కాలేజీలో తననంతా 'స్టడ్ బుల్' రావు అంటున్నారని.

ప్రిన్సిపాల్‌గాని, లెక్చరర్లుగాని ఏమీ అనే దమ్ములేదు రావుని.

డా.లక్ష్మీకుమారి కొడుకంటే మాటలు కాదు. ఆమె ధ్యేయం కొడుకుని డాక్టర్‌ను చేయాలని.

తన తర్వాత నర్సింగ్ హోమ్ బాధ్యతలు అప్పజెప్పాలని.

అప్పటికి ఆమెకు ఒక విషయం తెలిసిపోయింది.

రావు డాక్టర్ కాలేడు.

ఎలా!

ఏం చెయ్యాలి!!!

ఈ వృత్తిలో అతనికి ఆసక్తి వున్నట్టు లేదు. ఇంటర్ ప్యాసయిన తర్వాత మెడిసిన్ సీటుకు ప్రయత్నించలేదు.

తనతో నర్సింగ్ హోమ్‌కు తీసుకువెళ్ళేది!

పని నేర్చుకుంటే కనీసం నిర్వహణ సామర్థ్యం అయినా వస్తుందని ఆమె ఆశ.

లేడీ ఎంప్లాయీస్‌తో కలవకుండా కట్టుదిట్టం

వేసింది.

రావుకి అప్పటికే ఇరవై రెండేళ్ళు వచ్చాయి.

డైరీలో అంకె నలభై ఏడు దాటింది.

అప్పుడు!

సరిగ్గా అప్పుడు!!

స్వర్ణమధు, లక్ష్మి నర్సింగ్ హోమ్‌లో ప్రవేశించింది. పదిహేడు సంవత్సరాలు నిండిన స్వర్ణమధుకు అనారోగ్య మేమీ లేదు.

చదువు మానేసి ఇంట్లో కూర్చుంటే తోచదు. పైకి చదువుకోవాలన్న ఆసక్తి లేదు. సంగీతమన్నా పాటలన్నా ప్రాణం. మధురమైన పాటలు వింటూ, పాడుకుంటూ కాలక్షేపం చేస్తున్న స్వర్ణ మధుకు ఒకరోజు చిన్న కడుపు నొప్పి... ఇంట్లో అమ్మానాన్న కంగారు.

చెప్పినా వినకుండా బలవంతంగా లక్ష్మికుమారికి చూపించారు.

లేబరేటరీ పరీక్షలు. ఎక్స్‌రేలు.

రిజల్ట్స్. ఎన్ఏడీ.

నో ఎబ్‌నార్మలిటీ డిటెక్టెడ్.

దానికి వంద రూపాయలపైనే ఖర్చు.

వారంపైగా నర్సింగ్ హోము చుట్టూ ప్రదక్షిణ. స్వర్ణమధు రిపోర్టు తీసుకుని ఇంటికి వస్తూ వుంటే, దారిలో ఎవరో అబ్బాయి. ఎర్రగా, ఎత్తుగా, టెర్రీన్ షర్ట్, గాబర్డీన్ పాంటు లోపల టక్‌చేసి...

"హల్లో... మీతో చాలా అర్జంటుగా మాట్లాడాలి"

ఇబ్బందిగానూ, సిగ్గుగాను ముఖం పెట్టి అంది స్వర్ణమధు.

"ఎవరు... మీరు?"

"నేనూ నర్సింగ్ హోమ్‌లో పనిచేస్తున్నాను. నిజానికి నర్సింగ్ హోమ్ నాదే. మా అమ్మ అక్కడ ఒక డాక్టర్... డాక్టర్ లక్ష్మికుమారి..."

"ఆ..."

"నేనూ డాక్టర్‌నే... మొన్ననే పాసయ్యాను. ఈ పాత వాళ్ళకి రోగాల గురించి తెలీదు... మీకు..."

"నాకు..." స్వర్ణమధు కంగారుపడుతూ అంది.

ఆమెతో మాట్లాడిన ఆ పది నిమిషాల్లో ఒక విషయం అర్థమైపోయింది.

సిల్కు పరికిణీ, ఓణీలో వున్న అమాయకురాలయిన ఆ అమ్మాయికి పూర్తిగా లోకజ్ఞానం లేదు.

బంగారు రంగులో వున్న ఆమె ముఖం, నల్లటి పత్తయిన జుట్టు, అమాయకమైన పెద్ద కళ్ళు — ఆమెకింకా జనపోకడ తెలీదు. పదహారు నిండిన ఆమెలో అమాయకత్వం కొట్టొచ్చినట్టు కనపడుతోంది. సామదాన, భేద, దండోపాయాలు ఆమె మీద పనిచేయవు.

మరి ఏం చెయ్యాలి?!

ఇది తనకో 'ఛాలెంజ్' అనుకున్నాడు స్టడ్‌బుల్ రావు.

"మీకు ఒక భయంకరమైన వ్యాధి వుంది..."

అందమైన స్వర్ణమధు ముఖం పాలిపోయింది. గొంతు తడబడుతూ వుండగా అడిగింది.

"ఏం రోగం!"

"హెర్పిస్..."

హెర్పిస్ అంటే రావుకే తెలీదు. నర్సింగ్ హోమ్‌లో ఆ మాట రెండు మూడుసార్లు విన్నాడు.

"ప్రమాదమా?"

"చాలా డేంజరస్"

"ఏం చెయ్యాలి..."

"కంగారుపడకు. మా అమ్మకు తెలిసినా నిన్ను మాయమాటలు చెప్పి పంపేస్తుంది. ఎవరికీ చెప్పనంటే చెబుతా..."

"చెప్పండి..."

"ఇది రహస్యంగా వుండాలి... మీ పెద్దవాళ్ళకు — మా పెద్దవాళ్ళకు తెలియకూడదు. నేను ట్రీట్ చేసి నిన్ను బాగు చేస్తాను. నేనూ డాక్టర్నే కదా..."

"ఎలా... నర్సింగ్ హోమ్‌లో అందరూ వుంటారుగా..."

"అవన్నీ ఆలోచించే పెట్టాను. మధ్యాహ్నం ఎవరూ వుండరు. ఎవరికీ చెప్పకుండా రహస్యంగా వచ్చేయి"

"మరి మందులు..."

"నేను కొని వుంచుతా..."

"డబ్బు..."

"తర్వాత ఇద్దువుగాని. ముందు అర్జంటుగా ట్రీట్‌మెంట్ జరిగిపోవాలి..."

"రేపే వస్తా..."

స్వర్ణమధు భయం భయంగా నర్సింగ్ హోమ్‌కు వచ్చింది.

అధికారం, ధనం, అందంతోపాటు అల్పత్వం వుంటే అవి వియంత చేతిలో అణుబాంబు లాటిది.

లోకం తెలిసీ తెలియని వయసు, టెన్షన్‌తో, భయంతో జాగరూకతను మరిచిపోయింది.

మధ్యాహ్నపు వేళ.

నర్సింగ్ హోమ్ ఖాళీగా వుంది.

ఆకలి మంటతో వేగిపోతున్న పులిలా రావు డ్రెస్సింగ్ రూమ్‌లో తిరుగుతున్నాడు.

స్వర్ణమధు రాగానే అన్నాడు.

"మంచిదయింది నువ్వు వచ్చావు. నీ వ్యాధికి వేక్సీన్ రహస్యంగా తయారుచేసాను. దీని పవర్ గంటలలో పోతుంది. హెర్పిస్ అనే వ్యాధి చాలా భయంకరమైనది. ఈ వేక్సీన్ ప్రత్యేక తరహాలో ఇవ్వాలి..."

పగటిపూట చీకటి! రోగమే ఎరుగని యవ్వనంలో తిరుగులేని జబ్బు. రహస్యంగా ఇచ్చే వాక్సీన్! డ్రెస్సింగ్ రూములో స్ట్రాంగ్‌గా వుండే మందుల వాసనలు.

"నేనేం చేసినా భయపడకు. రోగం తగ్గాలంటే అంతే! ఇంజక్షన్ ఇస్తే కొంచెం నెప్పిగా వుంటుంది"

మెమ్మదిగా స్వర్ణమధు చెవిలో చెప్పాడు.

స్వర్ణ మధు డ్రెస్సింగ్ బల్ల మీద పడుకుంది.



## ఉత్తరం

"ఈవారం మనం ప్రచురించిన కామసుందరిగారి 'లేచిపోదామా?' కథకేమైనా ఉత్తరాలొచ్చాయా?"

"రచయిత్రిగారి అడ్రసు తెలియజేయమంటూ వేలాది ఉత్తరాలు వచ్చాయండీ"

—పద్మశ్రీ (మాణిక్యారం)



నిజం


"వినోద్‌ఖన్నా శాడిస్టు... వనంటే అతడికి ఆశక్తిలేదు. రాత్రంతా ఫుల్‌గా తాగేసి. ఉబ్బిపోయిన కళ్ళతో మర్నాడు సెట్స్ మీదకి ఆలస్యంగా వస్తాడు..." అంటాడు రంజిత్.

"వృత్తిపట్ల గౌరవం... నటన అంటే సరైన అవగాహన, ఆశక్తి లేని వాళ్ళతో నేను పనిచేయను. ఇలాంటి వాళ్ళలో వినోద్‌ఖన్నా ఒకడు..." అంటాడు మహేష్‌భట్.

వినోద్‌ఖన్నా గురించి దాదాపు ఇద్దరు ఒకలా చెప్పుకుంటే ఇందులో నిజంలేకుండా ఉండకపోదు.

ఆలోచించాల్సిన విషయమే.

—వింజమూరి కృష్ణమూర్తి





## పాయింటు

భర్త కాలర్ సవరిస్తూ గోముగా అడిగింది రాజశ్రీ

"ఏమండీ... మీరు లంచం తీసుకొనేది ఇంట్లోనేగా..."

"అవునే"

"మరయితే ఆఫీసుకు వెళ్లడమెందుకు?" అంటూ ముద్దుగా అడిగింది.

"??!!??"

—సి. శ్రీనివాసమూర్తి
(హిందూపురం)

రావు అప్పటికే చాలా అనుభవం గడించాడు.

"కళ్ళు మూసుకుని, నేను తెరవమన్న తర్వాతే తెరవాలి" అన్నాడు.

స్వర్ణ మధు బుద్ధిగా తలతిప్పి, కళ్ళు మూసుకుంది.

నైపుణ్యం సంతరించుకున్న రావు చేతుల, వీణతంత్రులను శృతి చేసినట్టు స్వర్ణమధు శరీర తంత్రులను శృతిచేసింది.

నివురుగప్పిన నిప్పులాటి శరీరం. రక్తనాళాల్లో వరదల్లా ప్రవేశించే ఎన్‌జైములు, సీక్రేషన్స్, తెలిసీ తెలియని మగతలో, స్వర్ణమధుకు ఏదో జరగరానిది జరుగుతున్నట్టు తెలుస్తోంది. వారించే ఓపికగాని, ఇష్టంగాని లేవు. హాలాహలం, అమృతం ఘర్షణలోనుంచి పుట్టినవే.

ఘర్షణలో ఏదో తన్మయత్వం... హాయి.

ఈ ఘర్షణలో పుట్టేది అమృతమా? హాలహలమా? రావు పని ముగిసింది.

"ఇక లే! వేక్సీన్ నీలో ఇంజక్ట్ చేసాను. నీకేం భయంలేదు..." అన్నాడు.

స్వర్ణమధు నిద్రలో నడిచే మనిషిలా నడిచి వెళ్లిపోయింది.

ఒక్కసారి ఆఘ్రాణించిన పుష్పాన్ని మరలా చూడడం అలవాటు లేదు రావుకు.

కాని స్వర్ణమధుతో అనుభవం మళ్ళీ మళ్ళీ కావాలని అనిపించింది.

అయితే ఆ కోరిక రావు జీవితాన్నే మార్చేస్తుందని అతననుకోలేదు.

మరో మధ్యాహ్నం...

భయం భయంగా స్వర్ణమధు నర్సింగ్ హోమ్‌కు వచ్చింది.

రావు డ్రెస్సింగ్‌రూములో రెడీగా వున్నాడు.

స్వర్ణమధు లోపలికి వచ్చింది!

రావు తలుపు మూసాడు.

"సారీ! మరో బూస్టర్ డోసు ఇవ్వాలి... అప్పుడు అనుకోలేదు" బల్లమీద పడుకోబెడుతూ అన్నాడు రావు.

స్వర్ణ మధు తలుపువైపే చూస్తూ వుంది.

స్టెరిలైజేషన్‌కు మరుగుతున్న నీటిలా, రావు రక్తం సెగలు కక్కుతోంది... అప్పుడే...

భదాల్న తలుపు తెరుచుకుంది.

ఇద్దరు పోలీసు అధికారులు... ముగ్గురు సీనియర్ డాక్టర్లు, నర్సింగ్ హోమ్ అధికారిణి డా.లక్ష్మీకుమారి.

"నౌ వాట్ డూ యూ సే!" సీనియర్ డాక్టర్లలో ఒకడు లక్ష్మీకుమారిని ప్రశ్నించాడు.

ఆమె మాట్లాడలేదు.

"అమ్మాయి. నువ్వు చెప్పు ఏం జరిగిందో!" స్వర్ణమధుతో అన్నాడు మరో డాక్టర్. అతను స్వర్ణమధుకు బంధువు. హెర్పిస్ వ్యాధి గురించి అతన్ని అడిగినప్పుడు విషయమంతా బట్టబయలయింది.

"నాకు భయంకరమైన వ్యాధి వుందని, అది సీక్రెట్ వేక్సీన్‌తోగాని నయం కాదని, ఇంజక్షన్ కూడా సీక్రెట్‌గా ఇవ్వాలని చెప్పాడు ఇతను" రావును చూపించి అంది స్వర్ణమధు.

"ఛీ... మన వృత్తినే సాకుగా తీసుకుని ఈ కన్యశీలాన్ని దోచుకున్నాడు. డిసీస్ ఎగెనెస్ట్ మెడికల్ ఎథిక్స్... ఆల్ ఎథిక్స్..."

"డాక్టర్! మీ నర్సింగ్ హోమ్‌లో ఇలా జరగడం దారుణం..."

"వాట్ ఎక్స్‌ప్లనేషన్ యూ హేవ్..."

"హి కెన్ బీ అరెస్టెడ్... అండ్ ప్రాసిక్యూటెడ్..."

డా.లక్ష్మీకుమారి బుర్ర తిరిగిపోయింది.

తన వారసుడిగా వస్తాడనుకున్న తన కొడుకు జైలుపాలవడమా?

తన కొడుకుతోపాటు కోడలు కూడా డాక్టర్ కావాలని కోరుకున్న కలలు గాలిలో కలిసిపోవలసిందేనా? కొడుకు జైలుకు.

అలా జరగడానికి వీల్లేదు.

ఆమె ఒక నిర్ణయానికొచ్చింది.

"హి విల్ మేరీ హెర్... ఈ అమ్మాయిని అతను పెళ్ళి చేసుకుంటాడు"

ఒక్కసారికన్నా ఎక్కువ పరిచయం వుంచుకోని రావు స్వర్ణమధుని పెళ్ళి చేసుకోవలసి వచ్చింది.

మనిషి స్టేటస్‌లో మార్పువచ్చింది.

మనసులో కాదు.

మిడిమిడి చదువుతో డిగ్రీ వచ్చింది. మెడికల్ డిగ్రీ జ్ఞానం రాలేదు.

అక్షరంముక్క వచ్చిన ప్రతివాడు అమెరికాలో స్థిరపడాలనో, చదువుకోవాలనో, కనీసం చూడాలనో వున్న కోరిక రావుకే కలిగింది.

ఆ అవకాశం వచ్చింది.

నర్సింగ్‌హోమ్ పంటగా పండించిన డబ్బుతో. పెళ్ళయిన స్వర్ణమధు బ్రతుకు నరకమే అయింది. స్వర్ణమధు ఆ ఇంటిలో కోడలిగా వచ్చింది.

ఆమె వునికే ఎవరికీ తెలీదు.

డిజిటల్ వాచిలో నెంబర్లు మారినట్టు, నెలలు గడిచాయి. ఆ నెంబర్లతోపాటు డాక్టర్ తన లిస్ట్ కూడా పెంచాడు.

వెన్నెల వసంతంలా గడిచిపోతున్న కాలం ఒక్కసారి గ్రీష్మతాపంలా కూడా మారుతుంది.

ఎస్‌టీడీ (సెక్సువల్లీ ట్రాన్స్‌మిటెడ్ డిసీజస్) సుఖరోగాలు తగులుతాయని అనుమానమున్న రావు పరీక్షలు చేయించుకుంటే బయటపడ్డ విషయం.


సుఖరోగాలేవీ లేవు.

అసలేవీ రోగాలు లేవు. పెర్‌ఫెక్ట్!

స్పెర్మ్ కౌంట్ నార్మల్‌కన్నా పడిపోయినట్టు తెలిసింది.

రావుకు సంతాన యోగ్యతలేదు.

అన్ని రోగాలకు మందులున్నాయి.






ఆచారం

సన్నీ, డింపుల్ ఎఫైర్ అంతయి యింతయి చివరకి కొంపకొల్లేరయ్యేలా వుంది చూస్తుంటే—

డింపుల్తో రొమాన్స్ సాగిస్తుంటే తను చూస్తూ ఊరుకోనని లండన్ వెళ్ళిపోయి, తన పేరెంట్స్‌తో శాశ్వతంగా వుండిపోతానని ఖరాఖండిగా చెప్తోంది సన్నీ వైఫ్.

డింపుల్‌కి దూరంగా వుండమని కొడుక్కి నానా విధాలుగా హితబోధ చేస్తున్నాడు తండ్రి ధర్మేంద్ర.

పాపం! అత్తాకోడళ్ళు!!

—ఆర్డీ

రోజురోజుకూ పెరుగుతున్న ఆస్తికి వారసుడే లేడు.

రావు భవిష్యత్ అంధకారంగా కనపడింది.

తనకూ కొడుకుండాలి!

వాడు చాలా ఉత్తముడుగా వుండాలి!!

తన కన్న గొప్పవాడు కావాలి!!!

తనలోని బలహీనతలు వాడిలో వుండకూడదు!!!

ప్రతీ మనిషి కోరుకునే సామాన్యమైన కోరికలు!

హఠాత్తుగా రావుకు ఒక విషయం తోచింది. క్షేత్రం లేకుండా మొక్క పెరగదు. పండు పండదు.

భార్య గుర్తుకొచ్చింది.

స్వర్ణమధు మీద అపారమైన ప్రేమ పుట్టుకువచ్చింది

"నేనూ అందరిలా వుంటాను. ఇక ని దగ్గరే వుంటాను..." అన్నాడు రావు.

చితికిన బుడగ, గడిచిన క్షణం తిరిగి రావు.

కాని రావు అదృష్టవంతుడేమో!

రావు తండ్రి కాబోతున్నాడు.

గర్వంగా ఫీలయిన రావు అనుకున్నాడు.

"నా నొసటికు రెండువైపులా తేనె రాసి వుంది..."

శతాధిక సుందరీమణులతో మధురమైన అనుభవం.

గృహస్థాశ్రమంలో ముత్యాలలాటి పిల్లలు.

మేఘాలలో విహరిస్తున్న రావుకు నేలమీదకు దించే వార్త స్వర్ణమధు చెప్పింది.

"నాకు మీ పిల్లవాడిని కనాలని లేదు. వాడు కూడా మీలాగే తిరుగుబోతయితే..."

రావు కోపం కట్టలు తెంచుకుంది.

స్వర్ణమధు చెంప ఛెళ్ళుమంది.

"ఇంకెప్పుడూ అలా అనకు..."

"తిరుగుబోతులకు పుట్టే పిల్లలకు అన్ని అవయవాలు సరిగా వుండవు."

రావుకు అనుమానం వచ్చింది.

ఆమె చెప్పిన దాంట్లో నిజం లేకపోలేదు.

పుట్టే బిడ్డకు కాళ్ళూ, చేతులూ, పెదవులు, కళ్ళు అన్నీ సరిగా వుంటాయా!?

సస్పెన్సుతో కుతకుతలాడిపోతున్నాడు.

రోజులు గడుస్తున్నకొద్దీ!

పుట్టుకతోనే గుండె జబ్బు రాదు కదా!

రక్తంలో సిఫిలిస్ క్రిములుంటాయా!

'ప్రీ స్కేనింగ్'కు స్వర్ణమధు వప్పుకోలేదు.

హఠాత్తుగా భగవంతుడు గుర్తుకొచ్చాడు డాక్టర్ రావుకు.

"భగవాన్! నా బిడ్డను అవిటివాడిని చెయ్యకు" అని ప్రార్థించాడు.

డెలివరీ రూములోపలకు స్వర్ణమధును తీసుకువెళ్ళినప్పటి నుండి రావులో ఒకటే టెన్షన్!

"నేను పాపం చేశానా! అందుకు నా బిడ్డను బాధిస్తాడా దేముడు... తన వారసుడు తన కన్నా గొప్పగా వుండాలి... వుంటాడా?"

డెలివరీ అయిన తర్వాత బయటకు వచ్చిన అబ్స్ట్రేటీషియన్ ఆత్రంగా అడిగాడు.

"హౌ ఈజ్ ది చైల్డ్..."

"పెర్ఫెక్ట్లీ నార్మల్..." నవ్వుతూ అంది.

కొండంత బరువు దిగినట్టయింది.

'నేను పొరబాట్లు చేస్తే, నా బిడ్డకు కొడుతుందా? ట్రాష్ థియరీస్' అనుకున్నాడు.

కాని రావుకు నిజం తెలియదు. పిడుగులాటి నగ్నసత్యం తన కోసం ఎదురుచూస్తూ వుందని. 'ట్రాష్ థియరీస్' అనుకున్నవి ట్రాష్ కాదని.

ఆపరేషన్ థియేటర్లో నుంచి తీసుకువచ్చేటప్పుడు స్వర్ణమధును మాత్రం తీసుకువచ్చారు. బేబిని తీసుకురాలేదు.

"ఏమైంది..."

"నథింగ్ టు వర్రీ... డాక్టర్లు పరీక్షిస్తున్నారు"

"డాక్టర్లా! ఎంతమంది..."

"డిపార్ట్మెంట్లో అందరూ... వెరీ ఇంట్రస్టింగ్ స్పెసిమన్..."

"స్పెసిమన్... అంటే..."

"మీ కొడుకు కాదు... కూతురు... కాదు. కొడుకు... కూతురు...'

"ఏమిటి మీరంటున్నది..."

"సారీ... మీ బిడ్డ హెర్మాఫ్రెడయిడ్... అంటే స్త్రీ, పురుష జననాంగాలు రెండూ వున్న బిడ్డ... ఫ్రీక్..."



## బైహార్ట్

మూడు ముక్కలు నేర్చుకుర మ్మన్న టీచర్తో స్టూడెంట్ సురేంద్ర–

"షటప్ " అన్నాడు

అంతే గూబ గుయ్ మన్పించింది టీచర్

"వాటే లౌలీ షాట్" అన్నాడు చెంప తడుముకుంటూ.

"పద ప్రిన్సిపాల్ దగ్గరికి–" అంది కోపంగా.

"కమాన్ డార్లింగ్–" అన్నాడు వెంటనే.

టీచర్ బిత్తరబోతే–

మూడు మాటలకి టీచర్ ఎందుకొట్టిందో తెలీక బిక్క ముఖం వేసాడు పాపం!

ఎ.సత్యనారాయణ (తెనాలి)

రావు నెత్తిన పిడుగు పడ్డట్టయింది.

ఫ్రీక్... వింత మనిషి...

రావు తల పట్టుకుని బెంచి మీద కూర్చుండిపోయాడు.

"ఏడీ... వారసుడు? ఫ్రీక్... వింత మనిషి... తనలాగే...

తన అనుభవాలు... ఫ్రీక్.

తన వివాహం... ఫ్రీక్.

తన డిగ్రీ...ఫ్రీక్.

తన జీవితం... ఫ్రీక్...

ఈ బిడ్డ... ఫైనల్ స్ట్రోక్.

భారంగా నడుచుకుంటూ తన ఫ్రీక్ వారసుడిని చూడడానికి థియేటర్లో అడుగుపెట్టాడు డాక్టర్ రావు.

*



సహచరిణి

తనతో కలిసి ప్రచారం చేయటానికి రమ్మని కోరాడట డింపుల్ని రాజేష్ఖన్నా! తరువాత వస్తాను ముందు నువ్వు వెళ్ళు ప్రచారానికి అని అందట డింపుల్.

ఎదురుచూసి చూసి ఎంతకు రాని భార్యని "ఎందుకిలా చేసావు?" అని ఆ తరువాత అడిగితే "ఆ– నీకు మనదేశం గురించే పూర్తిగా తెలీదు. అలాంటిది నువ్వు ఎలక్షన్లో గెలుస్తావని నాకు నమ్మకం లేదు. అందుకే రాలేదు!" అని కూల్గా జవాబిచ్చిందట డింపుల్ కపాడియా.

—సామర్ల

